


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com


Postal Reg.No. MPM/L22/VNEWS/19-21




సంపుటి : 6 సంచిక : 305 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 13-05-2020 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

## ఏపీలో 2051కి చేరిన కరోనా కేసులు

**(విన్యూస్, అమరావతి) :** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 10,730 నమూనాలు పరీక్షించగా... 33 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్టు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 2051కి చేరింది. కరోనాతో ఇప్పటి వరకు రాష్ట్రంలో 46 మంది మృతి చెందారు. ఇవాళ చిత్తూరు, నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాలో నమోదైన కేసులన్నీ తమిళనాడులోని కోయంబేడు మార్కెట్‌కు



వెళ్లివచ్చిన వారివేనని అధికారులు వెల్లడించారు. కరోనాతో ఇప్పటివరకు 1056 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 949 మంది చికిత్స పొందుతున్నారు. గడిచిన 24 గంటల్లో కరోనాతో కృష్ణా జిల్లాలో ఒకరు మృతి చెందినట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు సరకు రవాణా జరుగుతుండటం, తమిళనాడులోని కోయంబేడు మార్కెట్ కు వ్యాపారులు వెళ్లడం, మహారాష్ట్ర నుంచి వలస కార్మికులు వస్తుండటంతో పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోందని వైద్య ఆరోగ్యశాఖ భావిస్తోంది.

## ఆరోపణలు రుజువు చేయాలి: చంద్రబాబు


**(విన్యూస్, అమరావతి) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని విశాఖకు తరలించేందుకు ప్రయత్నించడం హేయమని అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఇలా చేయడం కోర్టు ఆదేశాలు బేఖాతరు చేయడమే



అవుతుందన్నారు. ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీకి తెదేపా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఆరోపిస్తున్నారనీ.. అలాంటిదేమైనా ఉంటే రుజువు చేయాలన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాకే ఎల్‌జీ పాలిమర్స్ కంపెనీ విస్తరణకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. విశాఖ గ్యాస్ లీక్ ఘటన మానవ తప్పిదమేనని.. ఘటనకు సంబంధించి సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి నైతిక బాధ్యత వహించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎల్‌జీ పాలిమర్స్‌ను తక్షణమే అక్కడనుంచి తరలించాలన్నారు. విశాఖలో అంతా బాగానే ఉందని మంత్రులు ప్రచారం చేయడం సరికాదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో రికవరీ రేటు 51.49%: జవహర్‌రెడ్డి

**(విన్యూస్, విజయవాడ) :** రాష్ట్రంలో కరోనా బారినపడి కోలుకుంటున్నవారి సంఖ్య పెరగడంతో.. యాక్టివ్ కేసులు తగ్గుముఖం పడుతోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1056 మంది డిశ్చార్జి అయ్యారన్నారు. రాష్ట్రంలో రికవరీ రేటు 51.49 శాతంగా ఉందన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. మరణాల శాతం తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జవహర్ రెడ్డి పేర్కొన్నారు. పాజిటివ్ కేసుల




గుర్తింపుతో పాటు హైరిస్క్ కేటగిరీ వారిని రక్షించుకోవాలని జవహర్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ఇతర వ్యాధులున్న వృద్ధులు ఈ కేటగిరీలోకి వస్తారని.. వృద్ధులకు పరీక్షలు చేయాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అత్యవసర కేసుల్లో ప్లాస్మా సేకరిస్తున్నామని.. దీనిలో భాగంగా స్విమ్స్, కర్నూలు జీజీహెచ్‌లో ప్లాస్మా సేకరిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్‌కు కేంద్రం నుంచి అనుమతి లభించిందన్నారు.

"వలస కార్మికులు, బయట నుంచి వచ్చే వారిపట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అలా వచ్చిన వారిని క్వారంటైన్ కేంద్రాలకు తరలిస్తున్నాం. మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్ వంటి చోట్ల నుంచి వచ్చిన వారికి పరీక్షలు చేస్తున్నాం. గుజరాత్ నుంచి రాష్ట్రానికి వచ్చిన ఏపీ మత్స్యకారులకు కరోనా లక్షణాలు లేవు. మహారాష్ట్ర నుంచి వచ్చిన వారికి మాత్రం లక్షణాలు ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చిన వలస కార్మికలకు పరీక్షలు చేస్తుంటే పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. కర్నూలు జిల్లాకు చేరుకున్న కార్మికుల్లో 37 మందికి పాజిటివ్ వచ్చింది. అనంతపురం జిల్లాలోనూ కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. కోయంబేడు మార్కెట్‌కు వెళ్లి వచ్చిన వారికి కరోన పరీక్షలు చేస్తున్నాం. కోయంబేడు మార్కెట్‌కు వెళ్లిన వారిలో చిత్తూరు, నెల్లూరు నుంచి ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి" అని జవహర్ రెడ్డి వివరించారు.

ప్రధాని నరేంద్రమోదీ సూచనలు మేరకు లాక్‌డౌన్ నుంచి బయటకు వచ్చే వ్యూహాలు తయారు చేస్తున్నామని జవహర్ రెడ్డి తెలిపారు. వివిధ రంగాలకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. కమిటీలు సమర్పించిన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.

## రూ. 20లక్షల కోట్లతో ఆర్థిక ప్యాకేజీ: మోదీ

**(ఢిల్లీ) :** కరోనాతో దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించారు. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ పేరిట రూ.20లక్షల కోట్లతో ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఇది మన దేశ జీడీపీలో 10 శాతమని తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మట్లాడుతూ.. "కరోనాతో నాలుగు నెలలకు పైగా ప్రపంచం పోరాడుతోంది. కరోనాపై విజయం సాధించేందుకు అందరూ కలిసి పోరాడుతున్నారు. ఈ వైరస్ ప్రపంచానికి తీవ్ర నష్టం కలిగించింది. ప్రస్తుతం ప్రపంచం సంక్షోభంలో ఉంది. మరింత సంకల్పంతో పోరాడాల్సిన సమయమిది. ఈ ఆపద మనకో సంకేతం.. సందేశం ఇచ్చింది. ఈ ఆపద మనల్ని అవసరం వైపు నడిపించింది" అన్నారు.



### ప్యాకేజీతో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం

ఈ ప్యాకేజీపై రేపట్నుంచి ఆర్థికమంత్రి వివరాలు అందిస్తారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక ప్యాకేజీ ద్వారా ఊతమిస్తాం. భారత్ సర్కార్ నుంచి వెళ్లే ప్రతి రూపాయి ప్రతి శ్రామికుడు, రైతు జేబులోకి నేరుగా వెళుంది. 21వ శతాబ్దపు ఆకాంక్షలకు తగినట్టు ఈ ప్యాకేజీ రూపకల్పన, నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదం చేస్తుంది. ఆర్థిక ప్యాకేజీపై కరోనా పోరాటంలో ప్రతిఒక్కరికీ చేయూతనిస్తుంది. దేశంలో ప్రతి పారిశ్రామికుడిని కలుపుకొని పోయేలా ప్యాకేజీ ఉపయోగపడుతుంది. భారత పారిశ్రామిక రంగానికి మరింత బలాన్ని చేకూర్చేందుకు ప్యాకేజీ ఉపయోగకరంగా ఉంటుంది" అని తెలిపారు.

### మరో కొత్త విప్లవానికి నాంది

"జన్‌ధన్ అభియాన్‌తో ఒక విప్లవాన్ని చూశాం. ఇప్పుడు మరో కొత్త విప్లవానికి నాంది పలకబోతున్నాం. భవిష్యత్తులో వ్యవసాయంపై ప్రభావం పడకుండా ఏర్పాట్లు. బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, పెట్టుబడుల ఆకర్షణకు ఆలంబనగా నిలుస్తుంది. జన్‌ధన్, ఆధార్, మొబైల్ (జామ్) సూత్రం ఎంతో ఉపయోగపడింది. ప్రపంచ పంపిణీ వ్యవస్థలో భారత్‌ది కీలక పాత్ర. మేకిన్ ఇండియా కల సాకారం చేయడానికి ఈ ప్యాకేజీ దోహదం చేస్తుంది. మన సామర్థ్యం, నాణ్యత అన్నింట్లోనూ నూతన ప్రమాణాలకు నాంది పలుకుతుంది. నాలుగో దశ లాక్‌డౌన్‌కు కొత్త రూపురేఖలు ఇద్దాం. స్థానిక మార్కెట్లు, స్థానిక పంపిణీ వ్యవస్థలు బలోపేతం కావాలి" అన్నారు.

### ప్రపంచ దేశాల్ని ఆదుకోవడంలో భారత్ ముందుంటుంది

"కరోనా నుంచి మనల్ని మనం రక్షించుకుంటూ ముందుకు సాగాలి. కరోనాకు ముందు కరోనా తర్వాత అని విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. భారత్‌లో కూడా అనేకమంది అయినవారిని కోల్పోయారు. ఒకే ఒక్క వైరస్ ప్రపంచాన్ని తలకిందులు చేసింది. ప్రపంచం మొత్తం ప్రాణం కోసం యుద్ధం చేస్తోంది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు.. వినలేదు. మన పోరాట సంకల్పాన్ని మరింత బలపరుచుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా నేటి పరిస్థితి నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉంది. ప్రపంచ మానవాళికి ఇదో పెద్ద సవాల్. ఒక చిన్న వైరస్ ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ఇలాంటి పరిస్థితిని మునుపెన్నడూ చూడలేదు. కరోనాతో వచ్చిన సవాళ్లను మనం అధిగమించాం.. అప్పుడు మన దగ్గర ఒక్క పీపీఈలు, N-95 మాస్క్‌లు ఉత్పత్తి కాలేదు. కానీ, ఇప్పుడు వాటిని లక్షల్లో తయారు చేస్తున్నాం. రోజూ 2లక్షల పీపీఈ కిట్లు, 2లక్షల N-95మాస్కుల్ని తయారుచేస్తున్నాం. వసుధైక కుటుంబం భావనలో ప్రపంచ దేశాల్ని ఆదుకొనేందుకు భారత్ ముందుంటుంది" అని చెప్పారు.

## భారత్‌లో 70వేలు దాటిన కరోనా కేసులు!

**(ఢిల్లీ) :** దేశంలో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. గడచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 3244 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో దేశంలో మొత్తం కేసుల సంఖ్య 70,756 చేరింది. నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా 87 మరణాలు సంభవించగా.. కరోనా సోకిన మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 2293 మృతిచెందారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. వైరస్ సోకినవారిలో ఇప్పటివరకు 22,454 మంది కోలుకోగా మరో 46,008 మంది చికిత్స పొందుతున్నారని ప్రకటించింది. ఈ తరుణంలో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమలవుతున్న తీరు, రాష్ట్రాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిన్న వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే దేశవ్యాప్తంగా వలస కార్మికుల తరలింపు, లాక్‌డౌన్ సడలింపు ఇస్తున్న నేపథ్యంలో వైరస్ తీవ్రత పెరగడం ఆందోళన కలిగిస్తోంది.



### మహారాష్ట్రలో 868, గుజరాత్‌లో 513 మరణాలు..

కొవిడ్-19 తీవ్రత అధికంగా ఉన్న మహారాష్ట్ర, గుజరాత్‌లలో మరణాల రేటు ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్రలో ప్రతిరోజు కొత్తగా వెయ్యికిపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. నిన్న ఒక్కరోజే 1230పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడంతో మొత్తం కేసుల సంఖ్య 23,401కి చేరింది. ఇప్పటివరకు ఈ వైరస్ సోకిన వారిలో 868 మంది మృత్యువాతపడ్డారు. గుజరాత్‌లోనూ మరణాల రేటు కలవరపెడుతోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 8541 కేసులు నమోదు కాగా 513మంది ప్రాణాలు కోల్పోయారు. దేశంలో కరోనాతో ఎక్కువ మరణాలు సంభవిస్తున్న రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలో మొత్తం 3785 పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా 221మంది మరణించారు.

### తమిళనాడులో 8వేలు దాటిన కేసులు...


తమిళనాడులో కరోనా తీవ్రత ఉగ్రరూపం దాలుస్తోంది. చెన్నై నగరంలోని కోయంబేడు మార్కెట్ కరోనా వ్యాప్తికి కేంద్రబిందువుగా మారిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. సోమవారం ఒక్కరోజే తమిళనాడులో 798మంది ఈవైరస్ బారినపడ్డారు. దీంతో మొత్తం బాధితుల సంఖ్య 8002కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 53మంది ప్రాణాలు కోల్పోయారు. పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటివరకు 2063 కేసులు నమోదుకాగా 190మంది మృత్యువాతపడ్డారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు కరోనా సోకి ప్రాణాలు కోల్పోయిన వారిసంఖ్య 113కు చేరగా 3988 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో 2018, తెలంగాణలో 1275 కేసులు..

తెలుగు రాష్ట్రాల్లో కొవిడ్-19 తీవ్రత కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో నిన్న కొత్తగా 79 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1275కి చేరగా ఇప్పటివరకు 30మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం నాడు 38పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడంతో మొత్తం బాధితుల సంఖ్య 2018కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 45మంది చనిపోయారు.

## రసాయనం తరలింపునకు ఏర్పాట్లు: బొత్స

**(విన్యూస్, విశాఖపట్నం) :** విశాఖపట్నం సమీపంలోని ఆర్.ఆర్. వెంకటాపురంలో ప్రమాదానికి కారణమైన ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమలో ఉన్న రసాయనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విశాఖలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్యాస్ లీక్ ప్రభావిత గ్రామాల్లో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేస్తున్నారన్నారు. ఐదు గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం ఐదు మెడికల్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఘటన అనంతరం 90 శాతం మంది ప్రజలు వారి వారి గ్రామాలకు చేరుకున్నారని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్యాస్ లీక్ బాధిత గ్రామాల్లో ప్రతి వ్యక్తికి రూ.10వేలు నష్టపరిహారం అందించనున్నట్లు మంత్రి తెలిపారు. మరికొన్ని గ్రామాలను కూడా బాధిత గ్రామాల్లో చేర్చాలని అడుగుతున్నారని.. వాటిని పరిశీలిస్తున్నట్లు మంత్రి వివరించారు.



ప్రస్తుతం బాధిత గ్రామాలకు మంచి నీటిని అందిస్తున్నామని, ఆయా గ్రామాల్లోని ప్రజలు యథావిధిగా తమ పనులు చేసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు అభద్రతకు గురికావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి బొత్స అన్నారు.

## మా నీళ్లను మేం తీసుకుంటాం: సీఎం జగన్

**(విన్యూస్, అమరావతి) :** 'మనకు కేటాయించిన నీటిని తీసుకోవడానికి మనం ప్రాజెక్టు కట్టుకుంటున్నామ'ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దీన్ని రాజకీయం చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన తన నివాసంలో ఇరిగేషన్ అధికారుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా జలాల అంశంపై ఆయన స్పందించారు. రాయలసీమ సహా నెల్లూరు, ప్రకాశం లాంటి ప్రాంతాల్లో తాగడానికి కూడా నీళ్లలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఎవరైనా మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రానికి కేటాయించిన నీటిని మాత్రమే వాడుకుంటామని స్పష్టం చేశారు. కేటాయింపులను దాటి ఏ రాష్ట్రం కూడా అదనంగా నీటిని వాడుకునే అవకాశం కూడా లేదని తేల్చి చెప్పారు. కృష్ణా బోర్డు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశాకే నీటి కేటాయింపులు చేస్తుందని తెలిపారు. ఆ కేటాయింపుల పరిధిని దాటి నీటిని తీసుకెళ్లడానికి బోర్డు కూడా అంగీకరించదన్నారు.

### సంవత్సరంలో పది రోజులే..

"మన హక్కుగా మనకు కేటాయించిన నీటిని తీసుకోవడానికి పోతిరెడ్డిపాడు వద్ద ప్రాజెక్టు కట్టుకుంటున్నాం. శ్రీశైలంలో 881 అడుగులు ఉన్నప్పుడు మాత్రమే పోతిరెడ్డిపాడు నుంచి 44వేల క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి అవకాశం ఉంది. ఈ స్థాయిలో నీటిమట్టం సంవత్సరంలో సగటున 10 రోజులకు మించి ఉండడం మహా కష్టం. ఆ పది రోజుల్లోనే పోతిరెడ్డిపాడు ద్వారా కరువు పీడిత రాయలసీమ సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు నీళ్లు వెళ్లాల్సి ఉంటుంది. అదే శ్రీశైలంలో నీటిమట్టం 854 అడుగులకు చేరితే 7వేల క్యూసెక్కుల నీరు కూడా వెళ్లడం కష్టం. ఇక 841 అడుగులకు చేరితే వేయి క్యూసెక్కులు మాత్రమే నీరు వెళ్తుంది. కొత్తగా కడుతున్న వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా 2 టన్నెల్స్ నుంచి వెళ్లేది గరిష్టంగా 9వేల క్యూసెక్కుల నీరు మాత్రమే. అది కూడా శ్రీశైలంలో నీళ్లు 854 అడుగుల వద్ద ఉంటేనే ఆ మాత్రం నీళ్ళైనా వెళ్తాయి" అంటూ ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న ప్రాజెక్టుల పరిస్థితిని సీఎం జగన్ వివరించారు.

### తెలంగాణ ప్రాజెక్టుల విషయానికొస్తే..

- తెలంగాణ వైపు ఉన్న ప్రాజెక్టులు చూస్తే.. పాలమూరు రంగారెడ్డి



ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా శ్రీశైలంలో నీళ్లు 800 అడుగుల స్థాయిలో కూడా రోజుకు 2 టీఎంసీల మేర ( 23,148 క్యూసెక్కుల నీరు) నీటిని తరలించవచ్చు. ఇలా 90 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు.
- ఇక కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా శ్రీశైలంలో 800 అడుగుల స్థాయిలో నీటిని రోజుకు 0.3 టీఎంసీల (3,500 క్యూసెక్కుల) నీటిని తీసుకెళ్లగలరు. ఇలా 40 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు.
- ఇదే 800 అడుగుల స్థాయిలో దిండి నుంచి రోజుకు 0.5 టీఎంసీలను (5,787 క్యూసెక్కులు) తెలంగాణ తీసుకెళ్లగలదు. ఇలా 30 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు.
- ఎస్ఎల్‌బీసీ ద్వారా అయితే శ్రీశైలంలో 824 అడుగులు నీటిమట్టం ఉన్నప్పుడు కూడా రోజుకు సుమారు 0.51 టీఎంసీ నీళ్లని (6,000 క్యూసెక్కులు) తెలంగాణ తరలించగలదు. అలా 40 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు.
- పైన చెప్పిన ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం నుంచి సుమారు 200 టీఎంసీల నీటిని తీసుకునే సామర్థ్యం తెలంగాణకు ఉందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. దీనికి తోడు జూరాల, భీమ, నెట్టెంపాడు, కోయల్‌సాగర్‌ల నుంచి కూడా శ్రీశైలంలోకి నీళ్ళు రాకముందే తెలంగాణ నీళ్లు తీసుకోగలుగుతుందన్నారు.

### మానవత్వంతో ఆలోచించాలి: సీఎం జగన్

- శ్రీశైలంలో ఒకవైపు 800 అడుగులు, ఇతర తక్కువ నీటిమట్టాల స్థాయినుంచి నీటిని ఇన్ని ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రం తీసుకెళ్తుంటే.. మరోవైపు ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన నీటిని వాడుకోవడానికి, కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి తాగునీరు ఇవ్వడానికి ఒక సదుపాయం మాత్రమే ఏర్పాటు చేసుకుంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఏపీకి పరిమితులు విధించాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.
- డబ్ల్యూడీటీ ప్రకారమే ఎవరు ఎన్నినీళ్లు వాడుకోవాలన్నది నిర్ణయించి, కృష్ణా రివర్ వాటర్ బోర్డు ఆ పంపకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. అలాంటప్పుడు ఎవరైనా దీన్ని రాజకీయం చేయడం కరెక్టు కాదని హితవు పలికారు.
- ఎవరైనా మానవత్వంతో ఆలోచించాలని కోరారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోజు మానవత్వంతో ఆలోచించడం వల్లే... తెలంగాణ ప్రాంతంలో ఇదే శ్రీశైలం నుంచి పాలమూరు%--%రంగారెడ్డి, దిండి ప్రాజెక్టుల నిర్మాణానికి సన్నద్ధత కాని, కల్వకుర్తి, ఎల్ఎస్‌బీసీ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా గాని తక్కువ నీటిమట్టం ఉన్నప్పుడు కూడా నీళ్లు తెచ్చుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. అందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతోనే వైఎస్సార్ ఆ స్థాయిలో నీటిని ఎత్తిపోయడానికి ప్రాజెక్టులు ప్రారంభించారన్నారు.
- 800 అడుగుల నుంచి తెలంగాణ నీటిని తీసుకోగా లేనిది మన కేటాయింపుల ప్రకారం మనం నీటిని తీసుకుంటే తప్పు ఎలా అవుతుందని సీఎం జగన్ ప్రశ్నించారు. మా నీళ్లను వేం తీసుకుంటామని తేల్చి చెప్పారు.

V న్యూస్

# కరెంటుపై కరోనా చీకట్లు

కరోనా వ్యాప్తి నియంత్రణకు విధించిన లాక్‌డౌన్ ఆంక్షలు విద్యుత్ రంగంపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయి. లాక్‌డౌన్ ఉన్నా దేశమంతా నిరంతరాయంగా (24 గంటలూ) అందరికీ కరెంటు సరఫరా అయ్యేలా చూడాలని ప్రధాని నరేంద్రమోదీ తాజాగా రాష్ట్ర ప్రభుత్వాలకు పిలుపునిచ్చారు. కానీ, గత నెల (ఏప్రిల్)లో దేశవ్యాప్తంగా కరెంటు వినియోగం ఏడాది క్రితం ఇదే నెలతో పోలిస్తే 22.75 శాతం తగ్గింది. విద్యుత్‌కు డిమాండు పడిపోవడం వల్లే వినియోగం పతనమైనట్లు కేంద్ర విద్యుత్ శాఖ తాజా గణాంకాల్లో వెల్లడించింది. పరిశ్రమలు, వాణిజ్య కరెంటు వినియోగం లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కరెంటు ఉత్పత్తి చేసి విక్రయించే 'విద్యుదుత్పత్తి సంస్థ' (జెన్‌కో)కు విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు కూడా రూ.లక్ష కోట్లకు చేరువయ్యాయి. కరోనా ఆంక్షలున్నాయని బకాయిల చెల్లింపులపై కేంద్రం తాత్కాలికంగా వచ్చే నెలాఖరుదాకా మారటోరియం విధించింది. ఆ తరవాతైనా ఈ సొమ్ము చెల్లించి తీరక తప్పదు.

బొగ్గు తవ్వి థర్మల్ కేంద్రాలకు అమ్మితేనే బొగ్గు రంగం కళకళలాడుతుంది. కరెంటు ఉత్పత్తి చేసి డిస్కమ్‌లకు అమ్మితేనే జెన్‌కోల ఆర్థిక చక్రం పరుగు పెడుతుంది. కొన్న కరెంటును ప్రజలకు, పరిశ్రమలకు అమ్ముకుని వినియోగమయ్యేలా చూస్తేనే డిస్కమ్‌ల వ్యాపారం సాగుతుంది. కానీ, దేశంలో గత నెల 8న జాతీయ విద్యుత్ గిరాకీ ఏకంగా లక్షా 16 వేల మెగావాట్లకు పతనమైంది. సరిగ్గా ఏడాది క్రితం 2019 ఏప్రిల్‌లో ఈ డిమాండు గరిష్ఠంగా లక్షా 76 వేల మెగావాట్లుంది. అంతకన్నా ఏకంగా 60 వేల మెగావాట్ల గిరాకీ తగ్గడం అసాధారణ అంశమే. ఆ మేర కరెంటు ఉత్పత్తి, సరఫరా, అమ్మకాలు పడిపోయినట్లు అర్థం. దాని ఉత్పత్తికి అవసరమైన బొగ్గును కూడా కొనలేదు. ఇలా ప్రతి రంగంపైనా లాక్‌డౌన్ ప్రభావం చూపుతోంది. గత నెలలో దేశం మొత్తమ్మీద 8,500 కోట్ల యూనిట్ల కరెంటును వినియోగించారు. గతేడాది ఇదే ఏప్రిల్‌లో పోలిస్తే 3,500 కోట్ల యూనిట్లు తక్కువగా వాడారు. తగ్గిన యూనిట్లవల్ల కోల్పోయిన ఆదాయం దాదాపు రూ.25 వేల కోట్లని అంచనా. కరెంటు వాడి ఉంటే ఆ సొమ్మంతా డిస్కమ్‌లకు వచ్చేది. వాటి నుంచి జెన్‌కోలకు, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలకు, ప్రభుత్వానికి పన్నుల రూపంలో వెళ్లేది. ఈ ఆర్థిక చక్రమంతా ఎక్కడికక్కడ ఆగడంతో విద్యుత్ సంస్థలన్నీ ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్నాయి. ఉదాహరణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గరిష్ఠ రోజూవారీ కరెంటు డిమాండు రికార్డు 24,600 మెగావాట్లుంటే, లాక్‌డౌన్ వల్ల అది కాస్తా తొమ్మిది వేల మెగావాట్లకు పడిపోయింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా డిస్కమ్‌లు నష్టాల్లో ఉన్నాయి. లాక్‌డౌన్‌వల్ల వినియోగం పడిపోవడంతో మరో రూ.20 వేల కోట్ల నష్టాలను మూటగట్టుకునే ప్రమాదముందని అంచనా. లాక్‌డౌన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ డిస్కమ్‌లు నష్టాలతో దివాలా తీసే స్థాయికి చేరతాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. గత డిసెంబరు నాటికే ఏపీ డిస్కమ్‌ల సంచిత నష్టాలు రూ.29 వేల కోట్లకు చేరాయి. తెలంగాణ డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. గతేడాది కరెంటు ఛార్జీల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఇంతవరకూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)కి ఇవ్వలేదు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లను రాయితీ పద్దు కింద డిస్కమ్‌లకు ఇస్తున్నా వాటిలో ఆర్థిక కష్టాలు తీరే పరిస్థితి లేదు. విద్యుత్ సంస్థలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే కేంద్రమే దిక్కని అన్ని రాష్ట్రాలూ ఎదురుచూస్తున్నాయి. లాక్‌డౌన్ వల్ల పరిశ్రమల విద్యుత్ వినియోగం 50 శాతం వరకూ పడిపోయిందని 'భారత పరిశ్రమల సమాఖ్య'(సీఐఐ) వెల్లడించింది. కరెంటు వినియోగదారుల్లో పరిశ్రమలు, వాణిజ్య కనెక్షన్లుండే సంస్థలు 20 శాతం కూడా లేవు. కానీ డిస్కంలకు వచ్చే ఆదాయంలో వీటిదే 80 శాతం ఉంటోంది. ఈ వర్గాలు కరెంటు వాడుకోకపోతే డిస్కమ్‌లకు నష్టం తప్పదు.

దేశంలో జెన్‌కోలకే కాకుండా వాటి నుంచి కరెంటు కొని ప్రజలకు విక్రయించే 'విద్యుత్ పంపిణీ సంస్థ' (డిస్కం)లు సైతం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సగటున యూనిట్ కరెంటును కొని ప్రజలకు సక్రమంగా సరఫరా చేసేందుకు సగటు వ్యయం ఏడు రూపాయలకు పైగా ఉంది. వ్యవసాయంతోపాటు పలు వర్గాలకు చాలా తక్కువ ధరలకే కరెంటు సరఫరా చేస్తున్నందువల్ల ఆదాయ, వ్యయాల మధ్య అంతరం పెరుగుతోంది. అన్ని రాష్ట్రాల డిస్కమ్‌ల ఆదాయ, వ్యయాల మధ్య పెరుగుతున్న ఆర్థిక అంతరం విలువ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2020-21)లో లక్ష కోట్ల రూపాయలకు చేరుతుందని, దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీల రూపంలో ఇస్తేనే మనుగడ సాధ్యమని ప్రముఖ రేటింగ్ సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చేవే రూ.21 వేల కోట్లున్నాయి.

ఇప్పటికే దేశంలో అన్ని డిస్కమ్‌లకున్న అప్పులు రూ.2.64 లక్షల కోట్లకు చేరాయి. ఇప్పుడు లాక్‌డౌన్‌లో వీటికి కరెంటు బిల్లుల రూపంలో రావాల్సిన ఆదాయంలో రూ.40 వేల కోట్ల వరకూ కోత పడుతోందని అంచనా. వీటికి ఆదాయం పెంచడంతోపాటు, అప్పులు తీర్చడానికి ఆర్థిక వనరులను చూపించడం తక్షణం తీసుకోవాల్సిన చర్య. పలు రాష్ట్రాలు ఏళ్ల తరబడి తక్కువ ఛార్జీలకో లేదా ఉచితంగానో కరెంటు ఇస్తూ డిస్కంలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. తీరా పుట్టి మునిగాక ఇక తమ వల్లకాదంటూ కేంద్రంకేసి చూస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ డిస్కమ్‌లు ఇలాగే మునిగే స్థాయికి చేరడంతో ఆదుకోవాలని కేంద్రాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. దేశంలో పలు రాష్ట్రాల డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితీ దాదాపు ఇదే. కేంద్రం తక్షణమే పూనుకుని కరెంటు కొనుగోలు, పంపిణీ, సరఫరా, విక్రయాల్లో పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. వడ్డీలేని రుణాలు, ఉత్పత్తి ధరకు అనుగుణంగా కరెంటు ఛార్జీల సవరణ, సౌర, పవన విద్యుదుత్పత్తి కేంద్రాలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలి. లాక్‌డౌన్ వల్ల నిర్మాణాలు నిలిచిపోయిన సౌర, పవన, థర్మల్ విద్యుత్కేంద్రాలకు పన్నులు, వడ్డీల నుంచి రాయితీలు అవసరం. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) ప్రకారం ప్రతి డిస్కం నిర్ణీత గడువులోగా ప్రతి విద్యుత్ కంపెనీకి సొమ్ము చెల్లించేలా ఏర్పాట్లు ఉండాలి. వ్యవసాయానికిచ్చే విద్యుత్‌ను నిర్ధారించేందుకు మీటర్లు పెట్టాలి. నిజంగా సేద్యానికి వాడే కరెంటు ఎంతనేది యూనిట్ల ప్రకారం లెక్కించే వ్యవస్థ ఉంటే ఇలాంటి తప్పుడు లెక్కలు రాయడానికి ఆస్కారమే ఉండదు. పేదలకు, ఇతర వర్గాలకు రాయితీల కింద కరెంటు ఇస్తే ఆ సొమ్మునంతా కచ్చితంగా బడ్జెట్ల ద్వారా రాష్ట్రాలు డిస్కమ్‌లకు ముందుగానే చెల్లించాలి. లాక్‌డౌన్‌తో మరింతగా కుంగిపోతున్న విద్యుత్ సంస్థలను ఆదుకునేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ లేకపోతే దేశ విద్యుత్ రంగానికి కరోనా మిగిల్చేది ఆర్థిక కారుచీకట్లేనన్న సంగతి మరవకూడదు.

# వలస కార్మికులను వారి స్వంత రాష్ట్రాలకు పంపుతాం : మంత్రి పేర్ని నాని



**(విన్యూస్, మచిలీపట్నం) :** వలస కార్మి కులు తమ సొంత రాష్ట్రాలకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన వెసులు బాటును ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధితో అమలుచేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారానికై వచ్చిన పలువురు నుంచి మంత్రి పేర్ని నాని వినతిపత్రాలు స్వీకరించారు. లాక్ డౌన్ కారణంగా వేరే రాష్ట్రాలలో చిక్కుకుపోయిన తమ వారిని తీసుకువచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కొందరు మంత్రి పేర్ని నానిని అభ్యర్థించారు. అలాగే మరికొందరు ఇక్కడి నుంచి వేరే రాష్ట్రాలకు ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని మరి కొందరు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, జార?ండ్ రాష్ట్రానికి ఈ నెల 14 వ తేదీన ( గురువారం ) ఒక ప్రత్యేక రైలు ప్రయాణించనుందని తెలిపారు. ఆ రాష్ట్రానికి వెళ్లేందుకు 48 మంది తమ పేర్లు ఇప్పటికే నమోదు చేయించుకున్నారని అలాగే, ఎంపికైన వారి పేర్లను పరిశీలించుకోవాలంటే మచిలీపట్నం తహసీల్దారు కార్యాలయంలో పరిశీలించుకోవచ్చని ఆయన తెలిపారు. పొరుగు రాష్ట్రాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసి వలస కార్మికులను వారి స్వస్థలాలకు పంపేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖకు చెల్లించినట్టు తెలిపారు. అయితే ఒకే రోజునే ఎక్కువ రైళ్లను ఆయా రాష్ట్రాలకు పంపడానికి సిద్ధంగా ఉన్నామ న్నారు.అయితే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరినీ స్క్రీనింగ్ చేయడానికి, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉన్నందున దశలవారిగా వలస కార్మికులను పంపు తున్నట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రకారం తమ వంతు వచ్చేవరకు ఓపికతో వేచి ఉండాలని మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు. రైలు దొరకదనే ఆందోళన వద్దని సూచిం చారు. ఈ నెలాఖరు వరకు అన్ని రాష్ట్రా లకు ఆంధ్రప్రదేశ్ నుండి వలస కార్మికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడుస్తాయని, వలస కార్మికులకు ప్రభుత్వం అన్ని రకా లుగా అండగా నిలుస్తుందని తెలిపారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి ఒక్కరికి క్వారంటైన్ తప్పనిసరి అన్నారు, అలాగే ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భౌతిక దూరం అమలు చేయాల్సి ఉన్నందున ప్రతి రైలులో 1200 మంది చొప్పున ప్రతిరోజు 6వేమంది వలసకార్మికులను వారి వారి ప్రాంతాలకు పంపుతున్నామన్నారు. తమ సొంత ఊర్లకు వెళ్లాలనుకునే వలస కార్మికులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకో వాలని సూచించారు. వరుస క్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి వలస కార్మికుడిని రైళ్లలో పంపుతామని వివరించారు. లక్నో, పాట్నా, జైపూర్, భోపాల్, కోల్కత, భువనేశ్వర్ తదితర నగరాలకు విజయవాడ నుంచి రైళ్లు నడుపుతున్నామన్నారు. కోవిడ్-19 నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు, తమ సొంత ఊర్లలో ఉన్న పరిస్థితుల గురించి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలసకార్మికులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి ముందస్తుగా తెలుసుకోవాలని సూచిం చారు. సొంత రాష్ట్రాలకు వెళ్లే రైళ్లలో అవకాశం వచ్చేంత వరకు తమ తమ పనుల్లో నిమగ్నం కావాలని సూచించారు.

# ఫైర్ డిపార్ట్‌మెంట్ హెూమ్ గార్డ్స్‌కి నిత్యవసర సరుకులు పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం) :** కోవిడ్-19 కరోనా వైరస్ నుంచి తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు కష్టపడుతు ప్రజలను కాపాడుతున్న ఫైర్ డిపార్ట్‌మెంట్ హెూమ్ గార్డ్స్ కి కృతజ్ఞతగా శ్రీనివాస్ రెడ్డి ఫైర్ ఆఫీసర్ వారి చేతుల మీదుగా వివిఎస్ గ్రూప్ అధినేత వేమూరి రమేష్, వేమూరి ఈశ్వర్ సుహాస్, బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ వారిచే నిత్యవసర వస్తువులు అందజేశారు.

# 350 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ




**(విన్యూస్, పెడన రూరల్) :** మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిడి & సన్స్ వెజిటబుల్ మర్చంట్ పెడన వారి సహకారంతో దాదాపు 350 కుటుంబాలకు ఇంటింటికి తిరిగి కూరగాయలు పంపిణీ చేశారు. కరోనా లాక్ డౌన్ వల్ల తినడానికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాక్ డౌన్ మొదలయినప్పటి నుంచి ప్రతి రోజు దాదాపు 400 భోజన పొట్లాలు పంపిణీ చేస్తున్నాం..అలానే నిత్యావసర సరుకులు,బియ్యం,కూరగాయలను కిట్ గా తయారు చేసి దాదాపు 250 మందికి పంపిణీ చేశారు. మంగళవారం పెడన కి చెందిన డిడి & సన్స్ వెజిటబుల్ మర్చంట్ వారు 500 కేజీల కూరగాయలు పేదలకు పంచమని అందించడం జరిగింది మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకో 200 కేజీలు కూరగాయలు కొని మొత్తంగా 700 కేజీల కూరగాయలను పెడన,కట్లపల్లి,తెలుగుపాలెం,బ్రహ్మపురం,నెరికెపాలెం పరిసర ప్రాంతాల్లో మనం సభ్యులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మామిళ్ల ఈశ్వర్ కుమార్,కార్యదర్శి మోతుకూరి వెంకటేష్,కోశాధికారి సింగరాజు సందీప్,మోతుకూరి నరేష్,పిల్లా అశోక్ కుమార్,అద్దంకి కొండబాబు,మోదుగుమూడి వ్యాదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# మనబడి నాడు నేడు సమీక్ష సమావేశం



**(విన్యూస్, పెడన) :** మనబడి నాడు నేడు లో భాగంగా మండలంలో ఎంపికైన 24 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు సీఆర్పీ లతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం జిల్లా ఉప విద్యాశాఖాధికారి యు వి సుబ్బారావు స్థానిక ఎం ఆర్ సి భవనం నందు నిర్వహించినట్లు పేర్కొన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ వల్ల కారణంగా పాఠశాలల అభివృద్ధి ఆలస్యం అయింది అన్నారు కానీ నేటి నుండి జూలై నెలలో గా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి బవిరి శంకర్ నాథ్ మాట్లాడుతూ ఇప్పటికే సిమెంటు ఇసుక ఈ పనులు సరఫరా అవుతుండగా నిధుల కొరకు ఉన్నతాధికారులు చెక్ పవర్ విషయంలో కొంత మినహాయింపు ఇచ్చారని తెలిపారు గతంలో ఈ చెక్ పవర్ ఆ ఆరుగురికి ఉండేదని దానిని నలుగురికి కుదించమన్నారు అందువల్ల ఈ నిధులు పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎస్ టి ఎస్ ఎం ఎస్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎం టి రామకృష్ణ ఏఈ మరియు డి ఈ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సాయం



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా పరిస్థితులు వలన ఇబ్బందుల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం 40వ రోజు సహాయ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 17 వ డివిజన్ జగన్నాధపురం లో లాక్ డౌన్ మరియు ఇసుక కొరతతో పనులు లేక ఇబ్బందుల్లో ఉన్నా 20 మంది భవన నిర్మాణ కార్మిక కుటుంబలకు 8,000 రూపాయల ఖరీదు చేసే నిత్యవసర వస్తువులు, బియ్యం, కోడిగుడ్లను న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అందజేశారు. నేటి కార్యక్రమానికి మచిలీపట్నంకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అమెరికాలో ఉన్న మల్లంపల్లి శిరీష, ఆమె భర్త చలువాది ప్రసాద్ వితరణ అందించినందుకు బాలాజీవారికి అభినందనలు తెలిపారు. గత ఆరు నెలలుగా ఇసుక కొరతతో లాక్ డౌన్లో పూర్తిగా జీవన ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ కార్పస్ ఫండ్ నుండి కుటుంబానికి 10,000 ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవన్ నిర్మాణ కార్మికులకి విజయకృష్ణ కృష్ణ జన జాగృతి సంస్థ తరఫున శికినం కాళిదాసు, అది నారాయణ మస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, నాగరాజు మాస్టారు కొటక్ మహీంద్రా బ్యాంకు అధికారి తాడేపల్లి రమేష్ ,గడ్డం రాజు, న్యాయవాదులు తాతా గోపి,తిక్కిశెట్టి ప్రసాద్ రావు, మాదిరెడ్డి బాబా, జి.నారాయణరావు, ఈమని సతీష్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారిపై ఉక్కుపాదం - ఎస్‌పి



**(విన్యూస్, మచిలీపట్నం) :** గత 5 రోజుల కాలంలో తెలంగాణా నుండి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న 2,954 మద్యం బాటిళ్లు స్వదీనం చేసుకుని, 143 ఎక్సైజ్ కేసులు నమోదు చేశారు. తెలంగాణా రాష్ట్రం నుండి కృష్ణా జిల్లా పరిసర ప్రాంతంలోకి అక్రమంగా మద్యాన్ని తీసుకొచ్చి సొమ్ము చేసుకోవలనుకునే వారిపై కఠిన చర్యలు అవలంభించాలని జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు జిల్లాలోని పోలీసు అధికారులును అప్రమత్తం చేశారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ మద్యం, ఇసుక రవాణా, నాటుసారా నియంత్రణకై ప్రత్యేకంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగంను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం నియంత్రణకై ప్రత్యేక పోలీసు బృందాలు, లోకల్ పోలీసు సిబ్బంది, మొబైల్ పార్టీలను నియమించామని, అంతేకాక తెలంగాణా రాష్ట్రం నుండి కృష్ణా జిల్లాలోకి ప్రవేశించే అన్ని రహదారులలో 54 సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేసేలా సిబ్బందికి అదేశాలు జారీ చేశామన్నారు. మద్యం బాటిళ్లతో పట్టుబడిన వారి వద్దనుంచి సమాచారం రాబట్టి, మద్యం ఎక్కడినుంచి తెస్తున్నది, ఎక్కడకు రవాణా చేస్తున్నది తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణించి అధిక ప్రాధాన్యత ఇచ్చే అక్రమ మద్యం రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టుబడ్డ వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. నియమించిన పోలీసు సిబ్బంది తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో నిఘాను పటిష్టం చేసి అక్రమ మద్యం రాయుళ్లను అణచివేస్తున్నారు.

గుట్టు చప్పుడు కాకుండా, చాటుమాటున వాహనాలలో తరలిస్తున్న అక్రమ మద్యంపై డేగకన్నుతో జిల్లా పోలీసులు పసిగడుతున్నారన్నారు. చందర్లపాడు, తిరువూరు, గంపలగూడెం,మైలవరం, ఏ.కొండూరు తదితర ప్రాంతాలగుండా ద్విచక్ర వాహనాలపై జిల్లాలోకి అక్రమ మద్యాన్ని రవాణా చేస్తున్న మద్యం బాబుల ఆట కట్టిస్తున్నారు. జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు గత 5 రోజుల కాల వ్యవధిలో జిల్లాలో పట్టుబడ్డ అక్రమ మద్యం సంబందించి ఈ నెల 11వ తేది వరకు వివరాలు ఇలా ఉన్నాయి. నమోదు చేసిన ఎక్సైజ్ కేసులు 143, కేసులలో అరెస్ట్ చేసి వ్యకులు 199, స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు2,954 మద్యం విలువ 9 లక్షల రూ., స్వాధీనం చేసుకున్న నాటుసారా 132, సీజ్ వాహనాలూ67( ద్విచక్ర వాహనాలు 62, నాలుగు చక్రాల వాహనాలు సీజ్ చేశారు. అక్రమార్జన కోసం ఆశపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని చూసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని, పోలీసుల కళ్లుగప్పి ఎటువంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వీకరించిన "స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో" ద్వారా ఎక్కడికక్కడ నిఘాను పటిష్ట పరిచి, అక్రమార్జన కోసం పాకులాడే వారిపై కొరడా ఝుళిపిస్తామని హెచ్చరించారు.

# 50 మంది దైవ సేవలకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ






**(విన్యూస్, కోడూరు) :** కోడూరు మండలం లోని 50 మంది దైవ సేవకులకు బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ వేములవల్లి సురేష్ ఆర్థిక సహాయంతో పాస్టర్ కోట ఏసుదాసు కోట కరుణ కుమార్ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో వారి చర్చి ప్రాంగణంలో అందచేశారు. ఈ కార్యక్రమానికి కోడూరు ఆర్ ఐ లంకె రామ్మోహన్ రావు, వీఆర్వో అన్సారీ, మండలంలోని కొంతమంది దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ




**(విన్యూస్, మచిలీపట్నం) :** కోవిడ్-19 కరోనా వైరస్ నుంచి తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు కష్టపడుతు ప్రజలను కాపాడుతు పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న 14 వార్డు సిబ్బందికి కి కృతజ్ఞతగా వివిఎస్ గ్రూప్ అధినేత వేమూరి రమేష్, వేమూరి ఈశ్వర్ సుహాస్, బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ వారిచే నిత్యవసర వస్తువులు అందజేశారు.

# తియ్యటి మాటతో మధురమైన అద్భుత జీవితం


బి మల్లికార్జున దీక్షిత్
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ల

**(విన్యూస్, మచిలీపట్నం) :** నిజమే తియ్యగా మృదువుగా మాట్లాడడం అనేది దేవుడిచ్చిన అద్భుతమైన వరం మనిషి మొహాన్ని శరీర ఆకృతిని చూసి ఇష్టపడే వాళ్ళు నోరిప్పగానే జడుసుకున్న రోజులున్నాయి మృదువుగా తియ్యగా మన సుశీలగారు లతామంగేష్కర్ గారు పాడుతుంటారు ఆ పాటలు వింటే మనసంతా హాయిగా ప్రశాంతంగా ఉంటుంది మరి కేవలం పాటలు వింటేనే అంత హాయిగా ఉంటే ఇంక మాటలు కూడా అలావుంటే జీవితమంతా ఎంత బావుంటుంది నిజం చెప్పాలంటే ఇలాంటి వాళ్ళతో అసలు గొడవలు రావు మాటలు వింటూవుంటే టైం అలాఅలా గడిచి పోతుంది ఎక్కువ మంది స్నేహితులను అభిమానులు ఏర్పడతారు అయితే అది దేవుడిచ్చిన వరం గ కొంతమందికి పుట్టుకతోనే అబ్బుతుంది మిగతావాళ్ళు అలమాట్లాడడానికి రోజు తగిన సాధన చెయ్యాలి కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి ఆవేశాన్ని తగ్గించుకోవాలి మాటల్లో మృదుత్వాన్ని చూపాలి ఇలాంటి వాళ్లకు ఆరోగ్యం కూడా బాగుంటుంది ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయి ఉద్యోగాలు కూడాతొందరగా దొరుకుతాయి ఏమంటారు

# కీర్తి హాస్పిటల్ నేతృత్వంలో నిత్యావసరాల పంపిణీ



**(విన్యూస్, పొన్నూరు) :** కరోనా లాగ్ డౌన్ కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పేదలను ఆదుకునేందుకు స్థానిక కీర్తి హాస్పిటల్ యాజమాన్యం ముందుకు వచ్చింది .స్థానిక ఎనిమిదో వార్డు లోని 200మంది పేదలకు బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ కార్యక్రమాన్ని కీర్తి హాస్పిటల్ డాక్టర్ శివ కుమార్, డాక్టర్ కీర్తి లా నేతృత్వంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా సోమవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు నిత్యావసరాలు, కూరగాయలు, బియ్యం పంపిణీ జరిపారు. ఈ సందర్భంగా కిలారి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కరోనా కారణంగా పనులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారిని ఆదుకునేందుకు పలువురు ముందుకు రావాలని కోరారు .పేదల నిత్యావసరాలు అందించేందుకు ముందుకు వచ్చిన కీర్తి హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ బాలస్వామి, మాజీ కౌన్సిలర్ ముకిరి అనిల్ కుమారి, కీర్తి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న -కటకం



**(విన్యూస్, పెడన) :** పట్టణం లో ఎక్కడా కూడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదని స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ ఆదేశాల మేరకు ఏడు ఎనిమిది వార్డుల్లో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నామని అవార్డ్ వైసిపి అభ్యర్థి కటకం ప్రసాద్ అన్నారు ఈ మేరకు కటకం మాట్లాడుతూ తన కార్యకర్తలతో కలిసి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించి చెత్తాచెదారాన్ని ఎత్తించి బ్లీచింగ్ పిచికారి చేయించటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోడూరి శ్రీను ముత్యాల మురళి సుబ్బారావు తదితరులు ఉన్నారు

# గేయ రూపంలో కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం అభినందనీయం: సీనియర్ సివిల్ జడ్జి, ఎం. అనురాధ



**(విన్యూస్, కైకలూరు) :** ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న కరోనాతో వచ్చే, నష్టాలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ స్థానిక విద్యాంజలి విద్యాసంస్థల ప్రిన్సిపల్ మొహమ్మద్ జమీల్ అహ్మద్, గేయ రూపంలో ఎంతో చక్కగా వివారించారు అని సీనియర్ సివిల్ జడ్జి ఎం. అనురాధ పేర్కొన్నారు. సామాజిక స్పృహతో కరోనా మహమ్మారిపై గెలుపును, గేయ రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా కైకలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, పల్లె ప్రజలకు అర్థమయ్యే రీతిలో కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయ లక్ష్మి మాట్లాడుతూ, కరోనా మహమ్మారి నుంచి రక్షణ పొందే విషయాలను చక్కగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ షణ్ముఖ సాయి, తెలుగుదేశం పార్టీ నాయకులు సుధా, పలువురు పెద్దలు పాల్గొని జమీల్ అహ్మద్ ను అభినందించారు.


# గేయ రూపంలో కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం అభినందనీయం: సీనియర్ సివిల్ జడ్జి, ఎం. అనురాధ





**(విన్యూస్, కైకలూరు) :** ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న కరోనాతో వచ్చే, నష్టాలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ స్థానిక విద్యాంజలి విద్యాసంస్థల ప్రిన్సిపల్ మొహమ్మద్ జమీల్ అహ్మద్, గేయ రూపంలో ఎంతో చక్కగా వివారించారు అని సీనియర్ సివిల్ జడ్జి ఎం. అనురాధ పేర్కొన్నారు. సామాజిక స్పృహతో కరోనా మహమ్మారిపై గెలుపును, గేయ రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా కైకలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, పల్లె ప్రజలకు అర్థమయ్యే రీతిలో కరోనా మహమ్మారిపై అవగాహన కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయ లక్ష్మి మాట్లాడుతూ, కరోనా మహమ్మారి నుంచి రక్షణ పొందే విషయాలను చక్కగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ షణ్ముఖ సాయి, తెలుగుదేశం పార్టీ నాయకులు సుధా, పలువురు పెద్దలు పాల్గొని జమీల్ అహ్మద్ ను అభినందించారు.


# రోగ నిరోధక శక్తి కోసం ప్రతిఒక్కరు పౌష్టిక ఆహారం విధిగా తీసుకోవాలి.సూపరింటెండెంట్ డాక్టర్.దివిజ

**(విన్యూస్, పులివెందుల) :** అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవం పురస్కరించుకొని ప్రాంతీయ ఆసుపత్రి లోని ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ క్రిష్ణవేణి సహకారం తో... రక్తనిధి కేంద్రం లో... ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది కి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. దివిజ చేతులమీదుగా కోడి గుడ్లు పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ దివిజ మాట్లాడుతూ... కరోనా బారిన పడకుండా ఉండాలి అంటే... ప్రతిఒక్కరు రోగ నిరోధక శక్తి పెంపుదల



కోసం పౌష్టిక ఆహారం తీసుకోవాలని కరోనా వ్యాప్తి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత గా సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్ లతో చేతులు శుభ్రం చేసుకొంటూ, వ్యక్తిగత శుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని...ఈ సందర్బంగా ఆమె సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమం లో హెడ్ నర్స్ అరుణ కుమారి, నర్స్ లు, ఆసుపత్రి సిబ్బంది, రక్తనిధి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# లాక్ డౌన్ నేపథ్యంలో ఫోటోగ్రాఫర్స్ కి నిత్యవసర సరుకులు పంపిణీ

**(విన్యూస్, పొన్నూరు) :** పొన్నూరు పట్టణంలో లాక్ డౌన్ తో రెండు నెలల నుండి ఎటువంటి ప్రోగ్రామ్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటునారు. చిన్నాచితక మరియు ఎక్స్పోజింగ్ కి వెళ్లేవారికి ఈ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో కొందరు ఇబ్బంది పడుతున్న ఫోటోగ్రాఫర్స్ కి ప్రతిభ ఫౌండేషన్ అధ్యక్షులు జాన్ వికిలిప్,




గ్లోబల్ ఫిజియోథెరపీ డాక్టర్ జాన్ సామ్యూల్, మరియు పీపుల్స్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు గూడవల్లి గంగాధర్, కాపునాడు పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు మిక్కిలి సత్య , తిరుమల ఫర్నిచర్స్ ప్రొప్రైటర్ తిరుమల శెట్టి సుధాకర్ , వెంకటేశ్వర భవన్ ప్రొప్రైటర్ అంబటి వెంకటేశ్వరరావు , గిరి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం అందించిన- ఎమ్మెల్యే జోగి రమేష్

**(విన్యూస్, పెడన) :** స్థానిక బ్రహ్మ పురం 22 వ వార్డు లో నివాసముంటున్న కొటారి సుబ్బారావు అనే వ్యక్తి క్యాన్సర్కు గురైన కారణంగా అతనికి ఆర్థిక సహాయం కింద ఏడు వేల రూపాయలు నగదును అందించినట్లు స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ అన్నారు ఈ మేరకు జోగి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు సుబ్బారావు క్యాన్సర్ వ్యాధి సోకిందని



అది తెలుసుకున్న వెంటనే కొంత నగదును సహాయంగా అందించామన్నారు అంతేగాక ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ కన్వీనర్ బండారు మల్లి కటకం ప్రసాదు వీణం రామ్ తదితరులు ఉన్నారు

# రానున్న విద్యా సంవత్సరం పాఠ్యపుస్తకాల పంపిణీ

**(విన్యూస్, పెడన) :** రానున్న విద్యా సంవత్సరం నాకు గాను 7 నుండి 10 వ తరగతి సంబంధించిన పాఠ్యపుస్తకాలను మొదటి విడతగా 1207 పుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు సరఫరా చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి bhaviri శంకర్ నాథ్ అన్నారు



ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందుగా 7 నుండి 10 వ తరగతి వరకు మొదటి విడతగా పుస్తకాల పంపిణీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద టైలర్ లకు వరప్రసాద్ నిత్యావసరాల వితరణ



**(విన్యూస్, పులివెందుల) :** కోవిడ్ – 19, నేపథ్యంలో లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన వర్గాలలో టైలర్లు కూడా ఒకరిని ,ముఖ్యంగా ఉగాది సీజన్లో, కరోనా సంక్షోభం రావడం వారికి గొడ్డలి పెట్టని, గత రెండు నెలలుగా టైలర్ షాపులు మూతపడి పనులు లేక పస్తులుంటున్న టైలర్ లకు చేయూతనందిస్తున్న వరప్రసాద్ అభినందనీయుడని, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం, (నర్సింగ్ డే ), ను పురస్కరించుకొని, స్థానిక సత్ర బడిలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మనోహర్ రెడ్డి, పట్టణ జ. భాస్కర్ రెడ్డి, తదితరులు “ది లేడీ విత్ ద లాంప్” ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పుష్ప నీరాజనాలు అందించి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రిమియా యుద్ధ సమయంలో కాళ్ళు,చేతులు కోల్పోయి, క్షతగాత్రులయిన సైనికులకు నైటింగేల్ చేసిన సేవలకు గుర్తుగా, ప్రతియేటా ఆమె జన్మదినాన్ని, నర్సింగ్ డే గా ప్రపంచమంతా జరుపుకుంటారని, అలాగే నేడు కరోనా పాజిటివ్ రోగులను చూసి అందరూ భయపడుతుంటే , నర్సులు ధైర్యంగా , తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా , వైద్య సేవలు అందిస్తూ ఎందరో సిస్టర్ లు ప్రపంచవ్యాప్తంగా వైరస్ సోకి అమరులయ్యారని,వారి త్యాగాలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. అలాగే తమవంతు సాయంగా కరోనా సోకకుండా కాపాడే మాస్కులు దాదాపు 25 వేలకు పైగా కుట్టి, పంపిణీ చేసిన పులివెందుల టైలర్ల సంఘాన్ని ఆయన అభినందించారు.

అనంతరం 75 మందికి పైగా పేద టైలర్ల కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వల్లెపు వరప్రసాద్ తన సొంత నిధులతో బియ్య%శీ%, కూరగాయలు, నిత్యావసరాలు మనోహర్ రెడ్డి , సీఐ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

పనులు లేక పస్తులు%శీ%టున్న , టైలర్ల బాధలను చూడలేక , తమ కుటుంబాలకు చేయూతనందించిన , ప్రజా సేవకుడు వరప్రసాద్ కు పులివెందుల టైలర్స్ అసోసియేషన్ నాయకులు శివారెడ్డి,బాదుల్లా ,శివ శంకర్ తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మేనేజర్ హాల్ గంగాధర్ రెడ్డి,రంగనాథస్వామి దేవస్థానం చైర్మన్ యేర్వ వెంకటసుబ్బయ్య, ఓతూరు రసూల్, వికలాంగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథ రెడ్డి, స్నేహిత అమృతహస్తం అధ్యక్షులు రాజు, కౌన్సిలర్ అభ్యర్థులు కోడి రమణ, కిశోర్,రాజ, డానియల్, సిద్ధయ్య, రవిశంకర్, వైకాపా నాయకులు చంద్రమౌళి, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# చీనీ రైతులను ఆదుకుంటాం... కడప ఎంపీ అవినాష్‌రెడ్డి



**(విన్యూస్, పులివెందుల) :** సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని చీనీ తోటలు పరీపరిశీలించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మార్కెటింగ్ స్పెషల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు.
పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో ఉన్న చీనీ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఉద్యాన పంటల రైతులు లాక్ డౌన్ వల్ల చాలా నష్టపోతున్నారని, ప్రభుత్వం ఉద్యానవన రైతుల వద్ద నుండి అరటి, చీనీ, పంటల ను కొనుగోలు చేస్తున్నామని, రైతుల వద్ద నుండి చీనీ కాయలు కొనుగోలు చేసి ఏసీ గొడౌన్ ల లో భద్రపరుస్తున్న మని లాక్ డౌన్ అయిపోయాక ఈ కాయలను మార్కెట్ ల లో అమ్ముతామని చీనీ కాయల కు టన్నుకు పది వేల రూపాయలు ధరలు చెల్లిస్తున్నామని, ఈ ధర రైతులకు సరిపోనప్పటికీ కాయలు కొనే వారే లేనప్పుడు ప్రభుత్వం ఈ ధర చెల్లిస్తుందని ఒకవేళ తర్వాత రేట్లు బాగా వస్తే కేజీకి పది రూపాయల చొప్పున ఇస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వల్ల రేట్లు లేక ఉద్యానవన పంటల రైతులు నష్టపోతున్నారని ఢిల్లీ మార్కెట్, తమిళనాడు మార్కెట్, ల నుంచి రెస్టారెంట్, జ్యూస్ లకు సేల్స్ ఉండేవని ప్రస్తుతం మార్కెట్ కూడా తక్కువ మోతాదులోనే కొంటున్నరని, పులివెందుల ప్రాంతంలో చీనీ కాయలను ఎలా కొనుగోలు చేస్తున్నారొ క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని సిఎం జగన్ ఆ శాఖ సెక్రటరీ ని ఆదేశించారని అందుకే ఈరోజు మార్కెటింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ మధుసూదనరెడ్డి ఈ ప్రాంతంలోని పంటలను పరిశీలించారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి ఉద్యాన శాఖ అధికారులు మధు సూధన రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, రైతులు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు .

# నిరాడంబరంగా ప్రారంభమైన హనుమజ్జయంతి ఉత్సవాలు



**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో 19 వ హనుమజ్జయంతి ఉత్సవాలను మంగళవారం ఉదయం పెదపాడు మండల వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షులు అప్పన కనక దుర్గా ప్రసాద్ గులాబీల పూజచేసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. తెల్లవారుజామునుండేలి ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు, గొట్టిపాళ్ల శ్రీనివాసాచార్యులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో స్వామి వారిని పూలతో అలంకరించారు.లాక్ డౌన్ కారణంగా భక్తులు బయటనుండే స్వామివారిని దర్శించుకున్నారు.

# బియ్యం కూరగాయలు పంపిణీ




**( విన్యూస్ , పొన్నూరు ) :** స్థానిక నిడుబ్రోలు క్యాబిన్ పేట లో మంగళవారం వైకాపా సీనియర్ నాయకుడు బొద్దులూరి రాంగారావు ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. అలాగే ఆలూరు రోడ్డు లోని కాలువ కట్ట మీద నివసిస్తున్న ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న నర్సులు ను అభినందించారు. వారికి బిస్కెట్లు పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గెరా సంజీవ్, మూకి రి అనిల్ కుమారి,కొల్లేరు శ్రీనివాసరావు, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset
Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279